# వినుకొండ నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన


ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, బొల్లాపల్లి మండలం, మే 28;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ వారంలో పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలంలోని అయ్యన్నపాలెం, గుమ్మనంపాడు మరియు రేమిడిచర్ల గ్రామాలలో భూగర్భ జలాల గురించి పర్యటించనున్నారు. తేదీ మరియు పర్యటన వివరాలను అధికారికంగా వెలువడిన వెంటనే తెలియపరచడం జరుగుతుందని సమాచారం.

# ఎమ్మిగనూరులో కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటిపై ఈడీ దాడికి నిరసన.. నిరసన ప్రదర్శన చేపట్టిన వామపక్ష కార్యకర్తలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు మే 30**
కేరళ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు పినరయి విజయన్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఋణ) అధికారులు సోదాలు నిర్వహించడాన్ని, అలాగే ఆ సమయంలో జరిగిన పరిణామాలను నిరసిస్తూ శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోనీ సోమప్ప సర్కిల్ సీపీఎం నాయకులు రాముడు, కార్యకర్తలు, నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ నినాదాలు చేశారు.

**రాజకీయ కక్ష సాధింపు:** కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను, ముఖ్యమంత్రులను వేధిస్తోందని నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో పినరయి విజయన్ ఇంటిపై జరిగిన ఈడీ దాడులు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని ఆరోపించారు.కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు: ఈ అప్రజాస్వామిక విధానాలను వెంటనే




మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోందంటూ నిరసనకారులు ప్లకార్డులు ప్రదర్శించారు.
ఈ నిరసన కార్యక్రమంలో పలువురు సీపీఎం స్థానిక నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు.

# గిరిజన ప్రజల కోసం సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుకు గిరిజన, సిపిఐ నాయకుల వినతి




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, మే 29 ;**
రాష్ట్రంలో పేరుగాంచిన ప్రఖ్యాత శైవ క్షేత్రమైన కోటప్పకొండ లో గిరిజన ప్రజల కోసం సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని శుక్రవారం ఎమ్మెల్యే గ్రీవెన్స్ లో కార్యక్రమంలో భాగంగా గిరిజన, సిపిఐ నాయకులు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాశివరాత్రి, తొలి ఏకాదశి, తో పాటు పలు పండుగ పర్వదినాలకు మహా అన్నదాన కార్యక్రమాలకు,ఇతరకార్యకలాపాలునిర్వహించుకునేందు కు సత్రానికి స్థలం కేటాయించాలన్నారు. ఆయా సామాజిక వర్గాలకు చెందిన వారికి సత్రాలకు స్థలాలు ఉన్నాయి, గిరిజన ప్రజల కోసం ఎటువంటి సత్రాలకు స్థలం కేటాయించలేదని, పండుగ పర్వదినాలలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గిరిజన ప్రజల కోసం స్థలం కేటాయించి తమకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పల్నాడు జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, నాయకులు బి.రాంబాబు నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య,యం. రాము నాయక్, షేక్ చిన్న జాన్ సైదా, బ్రహ్మయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కోదండ రాముడు సన్నిధిలో ప్రెస్ అకాడమీ చైర్మన్ సురేష్ కుమార్



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 29:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రాముని ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. అంతరాలయంలో సీతారామలక్ష్మణుల విగ్రహాల ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ రంగమండపంలో ఆలపాటి సురేష్ కుమార్ కు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరంటిటిడిఅధికారులుతీర్థప్రసాదాలుఅందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు రామ సుబ్బారెడ్డి రామాంజనేయులు కెమెరామెన్ అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు 'రైతు సేవా కేంద్రం' దగ్ధం: పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల

**తూర్పుగోదావరి/సీతానగరం/మే 29/ జనసముద్రం న్యూస్ :**
మండల పరిధిలోని పురుషోత్తపట్నంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి స్థానిక రైతు సేవా కేంద్రంపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో భవనంలో నిల్వ ఉంచిన సుమారు 6 వేల గోనె సంచులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. శుక్రవారం ఉదయం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేసి, నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతులకు, ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. జిల్లాలో రానున్న రోజుల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాల కింద నిలబడకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాస్, ఎస్సై పి వినయ్ ప్రతాప్ పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రామవరప్పాడు అబ్దుల్ కలాం నగర్‌లో పి4 పథకం లో భాగంగా రూ. కోటి వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**- గన్నవరం నియోజకవర్గం కేసరపల్లిలో దేశంలోనే తొలి ఏఐ (AI) శిక్షణ కేంద్రం ఏర్పాటు: ఎమ్మెల్యే యార్లగడ్డ**
**- హెచ్‌సీఎల్ (HCL) సంస్థ సహకారంతో యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ**
**- లక్షల రూపాయల జీతాలతో కూడిన ఉద్యోగాలు పొందేలా యువతకు శిక్షణ**
**-రామవరప్పాడు, ప్రసాదంపాడు ప్రాంతాల్లో కొత్త పీహెచ్‌సీ (PHC) కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తా : యార్లగడ్డ**





**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
రాష్ట్రంలో గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజవర్గం గా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని అబ్దుల్ కలాం నగర కాలనీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ పార్ట్‌నర్‌షిప్ (P4) కార్యక్రమంలో భాగంగా సుమారు రూ. కోటి వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు స్వర్ణాంధ్ర P4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ చెరుకూరి కుటుంబరావు, ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, ఎస్ఎల్వీ గ్రూప్ చైర్మన్ పెనుమాత్స శ్రీనివాసరాజు లతో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎస్ఎల్వీ చైర్మన్ రాజు కి ధన్యవాదాలు తెలిపారు. తన సొంత నిధులు కోటి రూపాయలతో పి-ఫోర్ లో భాగంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. గన్నవరం నియోజకవర్గ యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా హెచ్‌సిఎల్ సంస్థ సహకారంతో దేశంలోనే తొలిసారిగా ఏఐ శిక్షణ కేంద్రాన్ని కేసరపల్లి లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టెక్నికల్, నాన్-టెక్నికల్ యువతకు ఈ శిక్షణ ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, లక్షల రూపాయల జీతాలతో ఉద్యోగాలు పొందే స్థాయికి యువతను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు 7,500 నుంచి 8,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని, భవిష్యత్తులో ప్రతి నెలా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.
యువత ఆదాయం పెరిగితేనే నియోజకవర్గం, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములపై అన్యాక్రాంతం చేశారని మండిపడ్డారు. విజయవాడ రూరల్ మండలంలో 39 ఎకరాలు, బాపులపాడు మండలంలో 60 ఎకరాలకు పైగా ఆక్రమణలో ఉన్న భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య రంగ అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, సిహెచ్‌సి కేంద్రానికి సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.4 కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేశామని తెలిపారు. అదనంగా మరో రూ.5 కోట్లతో ప్రత్యేక ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు చెప్పారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు వంటి ప్రాంతాల్లో జనాభా ఆధారంగా కొత్త పిహెచ్‌సి కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రామవరప్పాడు గ్రామ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.14.32 కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గత పాలకులు గ్రామ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఈ ఏడాది రూ.1,500 నుంచి 1,600 కోట్ల వరకు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, గన్నవరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ & నియోజకవర్గ పి4 కోఆర్డినేటర్ రాజేష్, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, రామవరప్పాడు గ్రామ టిడిపి అధ్యక్షులు నబిగాని కొండయ్య, క్లస్టర్ ఇంచార్జి కొల్లా ఆనంద్, మాజీ సర్పంచ్ అద్దేపల్లి సాంబశివ నాగరాజు, మున్నంగి సత్యనారాయణ, బెజ్జవరపు సూర్యకుమారి, మేకల స్వాతి, అడ్డగిరి రామకృష్ణ, కోట మురళి, గుడివాక బాబు, కొంగన రవి, ఇజ్జు రాము, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుకి ఇంచు దూరంలో ఎలక్ట్రికల్ స్తంభాలు పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదాల బాటలో ప్రయాణికులు

**అనంతగిరి :జనసముద్రం న్యూస్ :మే 30**
అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో బొర్రా జంక్షన్ నుండి అనంతగిరి ఎలక్ట్రికల్ కార్యాలయం వరకు ఉన్న సుమారు ఐదు కిలోమీటర్ల ప్రధాన రహదారిపై రోడ్డు పక్కనే అత్యంత ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఈ మార్గం పూర్తిగా కొండ ప్రాంతం, మలుపులతో కూడుకున్న రహదారి కావడంతో ప్రతి రోజు వందలాది మంది గిరిజనులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహనాల ద్వారా ప్రయాణిస్తున్నారు. రోడ్డుకు కేవలం ఇంచుల దూరంలోనే విద్యుత్ స్తంభాలు ఉండటంతో చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు దారితీయవచ్చని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మలుపుల వద్ద బస్సులు తిరిగేటప్పుడు కిటికీ పక్కన కూర్చున్న ప్రయాణికులు చేతులు బయట పెట్టినా, అనుకోకుండా తల బయటకు పెట్టినా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది ప్రయాణికులు బస్సులో ప్రయాణించే సమయంలో వాంతులు రావడంతో కిటికీ బయటకు వంగాల్సి వస్తుందని, అలాంటి సమయంలో విద్యుత్ స్తంభాలు తగిలే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





ప్రతిరోజూ ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయాల్లో లేదా వర్షాకాలంలో దృశ్యమానం తగ్గిపోవడంతో ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉందని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని సందర్భాల్లో వాహనాలు స్తంభాలకు అత్యంత సమీపంగా వెళ్లి ప్రమాదం తప్పించుకున్న ఘటనలు జరిగాయని స్థానికులు పేర్కొంటున్నారు.
ఈ విషయంపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు, ముఖ్యంగా సంబంధిత ఏఈ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. "ప్రమాదం జరిగాక స్పందించడం కంటే ముందే చర్యలు తీసుకుంటే ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చు" అని ప్రజలు అంటున్నారు. రోడ్డు విస్తరణ సమయంలో లేదా స్తంభాలు ఏర్పాటు చేసే సమయంలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను కొంత వెనక్కి మార్చి ఏర్పాటు చేయాలని, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగి అమాయక గిరిజన ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.
ప్రస్తుతం ప్రజల ప్రాణ భద్రత కంటే అధికారుల నిర్లక్ష్యమే ఎక్కువగా కనిపిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పరిశీలన జరిపి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి ప్రజల ప్రాణాలనుకాపాడాలని గిరిజనులు, ప్రజాసంఘాలు, వాహనదారులు వేడుకుంటున్నారు.

# రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి, ఖరీఫ్ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించిన జిల్లా వ్యవసాయాధికారి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే29/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండలం పురుషోత్తపట్నంలోని రైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి బి. వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. గురువారం పిడుగుపాటు కారణంగా ఇక్కడి భవనంలో మంటలు చెలరేగిన నేపథ్యంలో, ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. వర్షాకాలంలో రైతు సేవా కేంద్రాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారితో పాటు కోరుకొండ ఏడీఏ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ సన్నద్ధతగా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను సకాలంలో అందుబాటులో ఉంచాలని, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు




వాడేలా రైతులను ప్రోత్సహించాలి, నమూనాల సేకరణ వేగవంతం చేయాలని,పిఎండిఎస్ కిట్ల పంపిణీపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు సకాలంలో అందేలా ఏపీఎస్ఆర్, ఏపీఏఐఎంఎస్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని,మండలంలోని ఎరువులు, పురుగుమందుల డీలర్లతో నిర్వహించిన సమావేశంలో అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతులకు నాణ్యమైన ఇన్పుట్స్ మాత్రమే విక్రయించాలని, ప్రతి అమ్మకానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. అధిక ధరలకు అమ్మినా, గడువు ముగిసిన నిల్వలను విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ఏవో ఏ. గౌరీదేవి, కోరుకొండ ఏవో రామతులసి, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



మహేశ్వరయ్య గుర్తించి అంత్యక్రియలు నిర్వహించారు

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మే 29:**

ఒంటిమిట్ట కోదండ రామాలయం రథం మండపం వద్ద శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందిన అనాధ శవానికి ప్రముఖ జర్నలిస్టు శివాలయ ధర్మకర్త మహేశ్వరయ్య ఒంటిమిట్ట పంచాయతీ అధికారి సిబ్బంది ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.

35 సంవత్సరాల వయసుగల మగ వ్యక్తి రామాలయం వద్ద మృతి చెందడంతో ఒంటిమిట్ట పంచాయతీ సిబ్బంది

## కరాటే విద్యార్థులకు డైట్ అందించిన గాడి సత్యం



**జనసముద్రం న్యూస్,మధురవాడ,విశాఖపట్నం,మే30**

వి ఎస్ టి స్కూల్ టిఐసి పాయింట్ జంక్షన్ ఆరిలోవ లో జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరాటే సమ్మర్ క్యాంపు కి 12వ వార్డు ఇంచార్జ్ టిడిపి లీడర్ గాడి సత్యం గారు, వి ఎస్ టి స్కూల్ ప్రిన్సిపల్ జి.ఎస్ నాయుడు గారు మరియు సచివాలయం సెక్రటరీ శేఖర్ గారు సమ్మర్ క్యాంపు కి విచ్చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులకు డైట్ ఇవ్వడం జరిగిందని షోటోఖాన్ కరాటే అకాడమీ చీఫ్ కోచ్ బూర రాజేశ్వరరావు తెలియజేశారు

ఈ కార్యక్రమాలు అంతా జీవీఎంసీ పర్యవేక్షణలో జరుగుతుందని తెలియజేశారు

## హిందూ శ్మశాన వాటికకు
## ఆరు డస్ట్ బిన్స్ వితరణ చేసిన తాళ్ళపల్లి పవర్ గ్రిడ్ కార్పొరేషన్

**జనసముద్రంన్యూస్, మాచర్ల , పల్నాడు జిల్లా, మే 29:**

మాచర్ల పట్టణంలోని జమ్మలమడక రహదారి లో గల మహాదేవుని ఆనందనిలయం (హిందూ శ్మశాన వాటిక) కు తాళ్లపల్లి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శుక్రవారం ఆరు డస్ట్ బిన్స్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా హిందూ శ్మశాన వాటిక లో జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్, శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సహాయం అందించిన తాళ్లపల్లి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారికి కృత్జ్ఞతలు తెలుపుతూ శ్మశాన వాటిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అంతిమ దహన సంస్కారాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అనేక మౌలిక సదుపాయాలు



కల్పిస్తున్నామని, కావున అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చెన్నకేశవరావు, కోశాధికారి గంగిశెట్టి రామలింగేశ్వరావు , ఉపాధ్యక్షులు ఓబులశెట్టి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16వ డివిజన్ లో సమస్యలు పరిష్కరించాలి.
## సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్



**జనసముద్రంన్యూస్, మే 29:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి 16వ డివిజన్ శాఖ సమావేశం కొల్లూరి సుధారాణి అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ 16వ డివిజన్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేనందువలన దోమల విపరీతంగా పెరిగిపోయి ప్రజల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 16వ డివిజన్ కైకలూరు బైపాస్ రోడ్డు నుండి పాల తూము వెళ్లే ప్రధాన రహదారి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్వి మూడు సంవత్సరాల గడిచినా ప్రభుత్వాలు మారినా, అధికారులకు వినతి పత్రాలు అందించినా నేటికీ ఆ రహదారి నిర్మాణం జరగలేదని ఎద్దేవా చేశారు. ఇటువంటి అనేక స్థానిక సమస్యలపై పార్టీ శాఖ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలపరిష్కారాన్నిగాలికి వదిలేసిందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం చేయని పక్షంలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠాన్ని చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, గొర్లి స్వాతి, శాయన అభిలాష్ కుమార్, కొండేటి రాంబాబు, దొండపాటి తులసి, ఉప్పులూరి జ్యోతి, లక్ష్మీ,భవాని, తదితరులు పాల్గొన్నారు.

## వనిత క్లబ్ ఆధ్వర్యంలో సారీ పెయింటింగ్ పోటీలు







**నరసాపురం మే 29 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శారీ పెయింటింగ్ పోటీలో పాల్గొన్న అభ్యర్థులకు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలో పాల్గొన్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత, కళా ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.




## ఒంటరి మహిళ హత్య కేసు ఛేదన: ఇద్దరు నిందితుల అరెస్ట్, రూ.56 లక్షల సొత్తు స్వాధీనం

**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం దావాజీగూడెం రోడ్డులోని జీకేఆర్ పారడైజ్ నివాస సముదాయంలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి, సుమారు రూ.56 లక్షల విలువైన బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీస్ ఉన్నతాధికారి వి. విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు.

కేసు వివరాలు:

నివాస సముదాయంలో ఒంటరిగా ఉంటున్న కాజ రజిత కుమారి (55) ఈ నెల 24న రాత్రి హత్యకు గురయ్యారు. మరుసటి రోజు ఉదయం పనిమనిషి సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నివాస సముదాయంలోని నిఘా కెమెరాలను పరిశీలించగా, రాత్రి 10:07 గంటలకు పరిచయస్తులైన పోలవరపు సుష్మ, ఆమె కుమారుడు పోలవరపు అజయ్ కుమార్ గదిలోకి ప్రవేశించి, 11:17 గంటలకు బయటకు వెళ్లినట్లు గుర్తించారు.

నిందితుల అరెస్ట్:

నిందితులు గన్నవరం కోనయ్య చెరువు సమీపంలో



ఉన్నట్లు సమాచారం అందడంతో, పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు.

నేరానికి కారణం:

నిందితురాలు సుష్మకు ఒక వ్యక్తితో ఉన్న వివాహేతర సంబంధానికి రజిత కుమారి అడ్డుగా ఉండటం, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆమె వద్ద ఉన్న బంగారం, నగదును దోచుకోవాలనే దురాశతో ఈ హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అజయ్ కుమార్ గతంలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, ఉయ్యూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఇతనిపై అనుమానితుల జాబితా (సస్పెక్ట్ షీట్) కూడా ఉందని పోలీసులు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న సొత్తు:

390 గ్రాముల బంగారం

రూ. 1,60,000 నగదు

నేరానికి వాడిన సుజుకి యాక్సెస్ వాహనం (AP40KF8842)

మొత్తం విలువ: రూ. 56 లక్షలు

ఈ కేసును వేగంగా ఛేదించిన ఉప పోలీస్ అధికారి (డీఎస్పీ) పాల శ్రీనివాస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్, సబ్ ఇన్‌స్పెక్టర్లు కె. శ్రీధర్, ఎం. నాగరాజు, ఎన్. ప్రశాంతి మరియు ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## కుందుర్పిలో వైసీపీ బి య ల్ఏ ల సమావేశం.
## -కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మాజీ ఎంపీ తలారి రంగయ్య.

**కుందుర్పి మే, 29,జనసముద్రం న్యూస్:**

కుందుర్పిమండల కేంద్రంలోని ప్రసిద్ధ అల్లిపీర స్వామి ఆలయ ఆవరణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ( వైఎస్ఆర్సిపి ) బూత్ లెవెల్ ఏజెంట్ల (బి యల్ ఎ) సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ (సి ఈ సి) సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు

హాజరయ్యారు.

**సమావేశంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ**

పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే నిజమైన బలమని కొనియాడారు. కుందుర్పి మండల పరిధిలోని అన్ని బూత్ కమిటీల ఏజెంట్లు వంద శాతం హాజరైన ఈ సభలో,ఆయన కార్యకర్తలకు భవిష్యత్తు కార్యాచరణ పై కీలక దిశానిర్దేశం చేశారు



ప్రతి బూత్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

తలారి రంగయ్య సమర్థవంతమైన నాయకత్వంలో, కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహం నింపేలా ఈ సమావేశం సాగింది.

సిఈ సి సభ్యులు మాదినేని ఉమామహేశ్వర



నాయుడు కూడా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా

కలిసి పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మరియు బూత్ కమిటీల ఏజెంట్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## క్లస్టర్ సమావేశం సూపర్ సక్సెస్ :-పొత్తూరి రామరాజు

**నరసాపురం మే 29 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి దనుంజయ్**

నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో క్లస్టర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్స్ వారీగా సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసిన క్లస్టర్ ఇన్చార్జ్‌లు, యూనిట్ ఇన్చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయడం అభినందనీయమన్నారు.

అలాగే డిజిటల్ మహానాడు కార్యక్రమంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు మరియు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్స్ స్థాయిలో నాయకులు సమిష్టిగా పనిచేయడం వల్లే కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని, ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ



కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఐక్యత మరియు క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ యధావిధిగా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు,

మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, 10 మంది క్లస్టర్స్ - సంధి నరసింహారావు, ఆకన సుబ్రహ్మణ్యం, శీలం హరి కృష్ణ, సంకరపు వెంకటేశ్వర్లు, కొల్లు పెద్దిరాజు, పాలూరి నరసింహారావు బాబ్జీ, కత్తిమండ ముత్యాలరావు, కొల్లాటి బాలకృష్ణ, చల్లా పరమకృష్ణ, జోగి రాధాకృష్ణన్ పండు, పాల్గొన్నారు. మరియు సంకు భాస్కర్ నాయుడు, పొన్నాల నాగబాబు, మామిడిశెట్టి సత్యనారాయణ, అధికారి అనంత రామారావు,

నల్లూరి సూర్యనారాయణ, బొల్లా నారాయణ విఠల్, పట్నాల జగన్మోహన్, మన్నే బాల కృష్ణా, పాల రాంబాబు,డొల్లా రత్నంరాజు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, సమతం వెంకటేశ్వరరావు, విప్పర్తి వెంకటేశ్వర్లు, నేతల ప్రసాద్, పిఎంఎ రాజు, తాడివాడ రమేష్, దేశెట్టి సత్యనారాయణ, జక్కంశెట్టి ఏడుకొండలు, నాగిడి రాంబాబు,చీకట్ల కనకదుర్గా, రేవు కృష్ణ, కొప్పిరెడ్డి నాగు, యలమంచిలి విజయ, దొంగ మురళి, పడవల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో మహానాడు గ్రాండ్ సక్సెస్...
## టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి.

**జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,మే29 వ తేదీ**

తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు, ఎన్టీఆర్ జయంతి వేడుకలను జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసికట్టుగా జయప్రదం చేశారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంధన పొదుపులో భాగంగా హైబ్రిడ్ వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ మహానాడు అందరికీ మరిచిపోని గొప్ప అనుభూతిని ఇచ్చిందని చెప్పారు. అలాగే ఈ పసుపు పండుగకు జిల్లాలో అత్యధిక శాతం మంది టిడిపి కుటుంబ సభ్యులు హాజరుకావడంతో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానం దక్కించుకుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏలూరు పవర్ పేటలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ సారి మహానాడును క్లస్టర్ స్థాయిలో కూడా నిర్వహించడంతో ప్రతిఒక్కరూ దీనిలో పాల్గొనే సువర్ణావకాశం దక్కిందన్నారు. రెండు రోజుల పాటూ జరిగిన కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందని, మహానాడు వేడుకలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చిందని జిల్లా సారధి బడేటి చంటి పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విభేదాలను పక్కన పెట్టి అందరూ ఐక్యంగా పనిచేసి కూటమికి మరో అద్భుత విజయాన్ని అందించాలని ఆయన కోరారు. తొలిసారిగా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి నారా లోకేష్ మహానాడుకు హాజరై రానున్న ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌లు



ఖచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించడం ఆహ్వానించదగ్గ పరిణామమని బడేటి చంటి సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తు మహిళలదేనని వారు అన్ని రంగాల్లో మరింతగా రాణించే విధంగా కూటమి ప్రభుత్వం అండదండలు అందిస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, పలువురు క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....